క్లుప్తంగా

బత్తుల బ్రహ్మానందరెడ్డికి దద్దాల శుభాకాంక్షలు



బత్తుల బ్రహ్మానందరెడ్డిని సన్మానిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

కనిగిరిరూరల్: వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ పరిశీలకునిగా నియమితులైన బత్తుల బ్రహ్మానందరెడ్డిని పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సోమవారం ఒంగోలులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందచేసి సన్మానించారు. పార్టీ నాయకులు పోలు జయరామిరెడ్డి, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, నాగోతు శ్రీకాంత్ చౌదరి, చెన్నుపాటి వెంకట్రావ్ చౌదరి, రేగుల బాలయ్య చౌదరి, ఆవుల తిరుపతిరెడ్డి చింతం శ్రీను, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవ తిరునాళ్ల



పూజల్లో పాల్గొన్న నేతలు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని తిమ్మరాజుపాలెంలో గ్రామ దేవతలు పోలేరమ్మ, అంకాళమ్మ, చౌడేశ్వరి అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయాల్లో రాత్రి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ సతీమణి దద్దాల మంజుభార్గవి, పలువురు పాల్గొని పూజలు నిర్వహించారు.

ఈదురుగాలులతో మోస్తరు వర్షం

సీఎస్‌పురం(పామూరు): సీఎస్‌పురంతో పాటు మండలంలోని పలుగ్రామాల్లో సోమవారం రాత్రి ఈదురుగాలులు, వడగండ్లతో కూడిన మోస్తారు వర్షం కురిసింది. ఈదురుగాలులతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. తీవ్ర ఉక్కపోత, ఎండవేడికి ఉన్న ప్రజలకు రాత్రి కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడటంతో ఊరటనిచ్చింది.

వసతులు కల్పించాలని వినతి

పొన్నలూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కావాల్సిన వసతులు ఏర్పాటు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రబాబు ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారం మంత్రి స్వామికి వినతి పత్రం అందజేశారు. పొన్నలూరు వచ్చిన మంత్రి స్వామిని కలిసి పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కళాశాలకు చుట్టూ ప్రహరీ లేకపోవడంతో రాత్రిళ్లు ఆకతాయిలు కళాశాల ఆవరణలో మద్యం సేవించి సీసాలు అక్కడే పడవేస్తున్నారని, కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మించాలని కోరారు. అలాగే ఓవీ రోడ్డు నుంచి కళాశాలకు వచ్చే రహదారి మట్టి రోడ్డు కావడంతో వర్షం పడినప్పుడూ బురదమయంగా ఉండి విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, సీసీ రోడ్డు నిర్మించాలని విన్నవించారు.

విజ్ఞాన తరగతులు సద్వినియోగం చేసుకోండి



పిల్లలతో ఆటలు ఆడిస్తున్న ఉపాధ్యాయురాలు

సీఎస్‌పురం(పామూరు): వేసవి విజ్ఞాన తరగతులు చిన్న పిల్లలకు ఎంతో ఉపకరిస్తున్నాయని గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కరరావు, అధ్యాపకుడు ఎస్.వెంకటరామయ్య అన్నారు. వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా సోమవారం అధ్యాపకుడు యస్.వెంకటరామయ్య తరగతులకు హాజరైన విద్యార్థులకు గణితం, స్పోకెన్ ఇంగ్లిష్ క్లాసులు మెళకువలు వివరించారు. గణితం అన్నిటికన్నా సులువైనదని, భయం లేకుండా అర్థం చేసుకుంటే అధికమార్కులు పొందటంతో పాటు భవిష్యత్ ఉన్నతంగా ఉంటుందన్నారు. ఉపాధ్యాయురాలు ప్రమీల విద్యార్థులకు తెలుగులో నీతి కథలు, ఇంగ్లిష్ పదాలు, తెలుగు వాక్యాలు పలికించారు. గ్రంథపాలకుడు ఆళ్ల భాస్కరరావు పాల్గొన్నారు.

ప్రసాద్ చంద్రకు సన్మానం



ప్రసాద్‌ను సన్మానిస్తున్న రామన వెంకటేశ్వరరెడ్డి, నేతలు

కనిగిరిరూరల్: ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రసాద్ చంద్రను సోమవారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీజీఈఏ జిల్లా కార్యవర్గ సభ్యులు రామన వెంకటేశ్వరరెడ్డి, సంఘ నాయకులు ఎం రమేష్‌బాబు, జీవి సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, మస్తాన్‌వలి, గోపినాథ్, రాజేష్, వి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మద్యం మత్తు.. జీవితాలు చిత్తు

- మద్యం మత్తులో తరుచూ ప్రమాదాలు
- డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు ప్రత్యేక దృష్టి
- నిత్యం వాహనాలు తనిఖీలు, కేసులు నమోదు
- నెల రోజుల్లో 20 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు



బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీలు చేస్తున్న ఎస్సై అనూక్



చెన్నిపాడు అడ్డరోడ్డు వద్ద మద్యం మత్తుల్లో ప్రమాదానికి గురై మృతి చెందిన యువకుడు



ముత్తరాసుపాలెం వద్ద మద్యం మత్తులో ట్రాక్టర్ నడిపి ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి

పొన్నలూరు: మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పలువురు రోడ్డు ప్రమాదలకు గురై తమ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మరి కొందరైతే తీవ్ర గాయాలపాలవుతూ శాశ్వత అంగవైకల్యానికి గురవుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వీరి నమ్ముకొని బతుకుతున్న కుటుంబసభ్యులు అనాథలుగా మిగిలిపోతు కుటుంబ పెద్ద దిక్కును కోల్పోతున్నారు. ఈ మధ్య కాలంలో ప్రతి రోజు ఏదో ఒక ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అయితే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మద్యం మత్తులోనే జరుగుతున్నాయి. ప్రధానంగా ద్విచక్రవాహనదారులు అయితే సుమారుగా 80 శాతం మంది ఇటువంటి ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు. ఇటువంటి క్రమంలో ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్, సూచనలు ఇస్తూ ముందుకు వెళ్తున్నారు.

నెల రోజుల్లోనే 20 కేసులు నమోదు


పొన్నలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో గత నెలలో 20 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఇటీవల తరుచూ ప్రమాదాలు జరుగుతుండటం, ఎక్కువ శాతం ప్రమాదాలు మద్యం మత్తులో జరిగినవి కావడంతో పోలీసులు దీనిపై దృష్టి సారించారు. నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహిస్తున్నారు. ప్రజల ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా వారంలో నాలుగు రోజులకు తగ్గకుండా వాహనాల తనిఖీ చేపడుతున్నారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే మరోసారి ఇటువంటివి జరగకుండా వారిపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కోర్టులో హాజరుపరుస్తున్నారు. కోర్టుల్లో కూడా న్యాయమూర్తులు కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాలు పోగొట్టుకుండా వారికి జరిమానాలు, అవసరాన్ని బట్టి జైలు శిక్ష విధిస్తున్నారు. అయితే పోలీసులు కేసులు నమోదు చేస్తున్నప్పటికీ తీరు మార్చుకోకుండా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో రెండు, మూడు సార్లు పట్టుబడిన వాహనదారులకు న్యాయమూర్తులు భారీగా జరిమానాలు విధిస్తున్నారు. ఇటీవల కాలంలో కందుకూరు, కనిగిరి మధ్య ఓవీ రహదారిపై మద్యం మత్తు ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకున్న వాహనదారుల సంఖ్య అధికమైంది.

- జనవరిలో చిన్నపాడు అడ్డరోడ్డు వద్ద కనిగిరి మండలం కంఠంవారిపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం తాగి వాహనం నడిపి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.
- గత నెలలో ముత్తరాసుపాలెం రోడ్డు ప్రమాదంలో మద్యం తాగి ట్రాక్టర్ నడుపుతూ అదుపుతప్పి కాల్వలోకి వెళ్లడంతో గ్రామానికి చెందిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.

తీరు మార్చుకోని వాహనదారులు...

డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలు నివారించడానికి పోలీసులు నిత్యం తనిఖీలు చేపట్టి కేసులు నమోదుతో పాటు కౌన్సెలింగ్ ఇస్తున్నా వాహనదారులు తీరు మారడం లేదు. ఏదో ఒక సమయంలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడుతూనే ఉన్నారు. బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షలు చేసినప్పుడు అందులో 50 నుంచి 100 పాయింట్లు వరకు నమోదైతే కోర్టులో హాజరపరిచినప్పుడు జరిమానాతో పాటు రెండు రోజుల వరకు జైలు శిక్ష ఉంటుంది. అలాగే వంద పాయింట్లు దాటితే మద్యం సేవించిన శాతాన్ని బట్టి జరిమానా, జైలు శిక్ష వేస్తారు.

వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తున్నాం



ఈ మధ్య కాలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. మద్యం మత్తులో నడిపే వారితో పాటు ఎదురుగా వచ్చే అమాయక ప్రజలు కూడా ప్రమాదాలకు బలవుతున్నారు. వీటిని అరికట్టడానికి నిత్యం ఏదో ఒక ప్రాంతంలో తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తున్నాం. సామాజిక బాధ్యతగా బావిస్తూ ప్రమాదాల నివారణకు కృషిచేస్తున్నాం. వాహనదారులు దీనిపై చైతన్యం కావాలి.

– కట్టా అనూక్, ఎస్సై పొన్నలూరు



పార్టీ నేతలను ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ

తిరునాళ్లకు నేతలను ఆహ్వానించిన దద్దాల

పీసీపల్లి: మండల పరిధిలోని వెంగళాపురం సమీపంలో పాలేటి గంగమ్మ నది ఒడ్డున పాలేటి గంగమ్మ తిరుణాళ్ల ఈ నెల 16న ప్రారంభం కానుంది. తిరునాళ్ల మహోత్సవానికి రావాలని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ పలువురు నేతలను ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం రీజనల్ కో ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మార్కాపురం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఒంగోలు ఇన్‌చార్జి చుండూరు రవిబాబులకు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో పీసీపల్లి మండల నాయకుడులు పోలు జయరామిరెడ్డి, నాగోతు శ్రీకాంత్ చౌదరి, చెన్నుపాటి వెంకట్రావు చౌదరి, రేగుల బాలయ్య చౌదరి, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, ముల్లంగి రవీంద్రరెడ్డి, ఆవుల తిరుపతిరెడ్డి ,చింతం శ్రీను పాల్గొన్నారు.

దద్దాలను తిరునాళ్లకు ఆహ్వానించిన నేతలు

పీసీపల్లి: ఈ నెల 16న జరగనున్న పాలేటి గంగమ్మ తిరునాళ్లకు వైఎస్సార్ సీపీ మండల నాయకులు నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్‌ను ఆహ్వానించారు. పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, ఓకేరెడ్డిలు దద్దాలను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దద్దాలను సన్మానించారు. వీరి వెంట పిచ్చిరెడ్డి, బి.యోగిరెడ్డి, పి. వెంకటేశ్వర్లు, పి.చెన్నకేశవులు, ఎం. భాస్కర్, ఎం రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనిగిరిలో పోలీసుల కార్డెన్ సెర్చ్

- 30 బైక్‌లు, 2 ఆటోలు స్వాధీనం



కార్డెన్ సర్చ్‌లో పోలీసు అధికారులు

కనిగిరిరూరల్: పట్టణంలో సోమవారం పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆధ్వర్యంలో సీఐ ఎస్‌కే ఖాజావలి, కనిగిరి, హెచ్‌ఎంపాడు, పీసీపల్లి, వెలిగండ్ల ఎస్సైలు టి.శ్రీరాం, కె.మాధవరావు, జి.కోటయ్య, కృష్ణ పావనిలు, సబ్‌డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది కార్డెన్ సర్చ్‌లో పాల్గొన్నారు. పట్టణంలోని బీసీ కాలనీ, మంగళి మాన్యం, దొరువు బజార్, కాశిరెడ్డి కాలనీ తదితర చెడు నడత, పాత నేర చరిత్ర కల్గిన వ్యక్తులు ఉండే ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను విక్రయిస్తున్న పలువురి గృహాలను తనిఖీ చేశారు. పత్రాలు లేని సుమారు 30 ద్విచక్ర వాహనాలను, రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఆయా వాహనాలను పరిశీలించి ఎంవీ యాక్ట్ ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

తల్లిదండ్రులు పిల్లలపై పర్యవేక్షణ ఉండాలి

తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు. పిల్లల రోజు వారీ కార్యకలాపాలు, నడవడిక, ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు అనేది తెలుసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. గంజాయి యువతపై ఎక్కువ ప్రభావం చూపుతోందన్నారు. గంజాయి గూర్చి ఏవరైనా సమాచారం అందిస్తే తక్షణం అందుకు కారణం అయిన వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

ప్రభుత్వ విధానాలపై నిరసన



మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకుడు విజయసారథి



తహసీల్దార్ కార్యాలయంలోని అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

కనిగిరిరూరల్: విద్యారంగంలో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఐ విజయసారథి మాట్లాడుతూ విద్యా సంస్కరణలు, పునర్వ్యవస్థీకరణల పేరుతో విద్యారంగాన్ని ప్రయోగశాలగ మార్చడం తగదన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఎస్జీటీలను కేటాయించాలని, ప్రాథమిక తరగతులను హైస్కూల్‌కు అను సంధానం చేసే విధానంను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం 9 పాఠశాలల విధానాన్ని ఉప సంహరించుకోవాలన్నారు. 45 మంది విద్యార్థులు దాటిన తర్వాత రెండో సెక్షన్‌ను అనుమతించాలన్నారు. ఉపాధ్యాయులకు పీఆర్సీ ఇవ్వాలని, 30 శాతం మధ్యాంతర భృతి చెల్లించాలన్నారు. పొట్లేళ్ల మాల కొండయ్య మాట్లాడుతూ 117 జీవో రద్దు పేరుతో పాఠశాలలను నిర్వీర్యం చేయడం సరికాదని, ప్రాథమిక పాఠశాలలను కాపాడాలని, ఉపాధ్యాయుల కేటాయింపుల్లో ఉన్న అసంబద్ధతను తొలగించాలని, 11వ పీఆర్సీ బకాయిలు విడుదల చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, మూడు డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందచేశారు. కార్యక్రమంలో హజరత్‌రెడ్డి, తోట శ్రీనివాసులు, కేవీ సుబ్బయ్య, ఎస్‌కే హుస్సేన్, రామ్మోహన్, ఎన్‌వీ రమణ, ఎన్ రమేష్ బాబు, ఒంగోలు వెంకటేశ్వర్లు, పి అరుణ, ఎస్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

మర్రిపూడి: ప్రాథమిక పాఠశాలలకు పూర్వ ప్రాథమిక విద్యను అనుసంధానం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వాకా జనార్దన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వినతిపత్రాన్ని తహసీల్దార్ సురేష్‌కు అందజేశారు. ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి టంగుటూరి నాగరాజు, జిల్లా కౌన్సిలర్ ఎంవీ నారాయణ, కోటేశ్వరరావు, కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అసంబద్ధ విధానాలు విడనాడాలి

కందుకూరు రూరల్: పాఠశాలలలో అసంబద్ధ విధానాలకు వ్యతిరేకంగా సోమవారం కందుకూరులోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కందుకూరు జోన్ కన్వీనర్ ఎస్‌డీ.మునీర్‌బాషా, కో కన్వీనర్లు జనిగర్ల శ్రీనివాసులు, ఆరేబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలకు పూర్వ ప్రాథమిక పాఠశాలలు అనుసంధానించాలన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలకు స్కూల్ అసిస్టెంట్లను కొనసాగించాలన్నారు. ప్రీ హైస్కూల్‌కు ప్రధానోపాధ్యాయులు, పీడీ పోస్టులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత పాఠశాలలో 45 మందికి ఒక సెక్షన్ దాటిన చోట రెండవ సెక్షన్, ఆ పై ప్రతి 35 మందికి సెక్షన్లు ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు, 12వ పీఆర్సీ ప్రకటన, 11వ పీఆర్సీ ఆర్థిక బకాయిలు విడుదల చేయాలన్నారు. మైనర్ మీడియం స్కూల్స్ కొనసాగించాలన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో రోల్‌తో నిమిత్తం లేకుండా ఇద్దరు టీచర్లు ఉండేలా చూడాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. పూర్వ జిల్లా ఉపాధ్యక్షుడు తలారి సుబ్బారావు, సీనియర్ ఉపాధ్యాయులు వెంకటస్వామి, సన్ ప్రసాద్‌రావు, మెహరాజుద్దీన్, బాలకోటయ్య, తోట శ్రీనివాసరావు, కమలాకర్, అసదుల్లా తిరుమలరావు, వేణుగోపాల్ రావు, రవీంద్రారెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాసచారి, పీవీ.రత్నం, కె.వెంకటేశ్వర్లు, కె.రమేష్, వై.మురళీకృష్ణ, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

పీసీపల్లి: స్థానిక ఎన్‌టీఆర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహసీల్దార్ ఉష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.

డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం



ఏడుకొండలను సన్మానిస్తున్న సిబ్బంది, నాయకులు

పామూరు: మండలంలోని కంబాలదిన్నె వైద్యశాల డాక్టర్ గద్దే ఏడుకొండలు ఇటీవల ఉద్యోగోన్నతి పొంది జిల్లా ఆయుష్‌శాఖ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక వైద్యశాలలో ఏడుకొండలను వైద్యసిబ్బంది, పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీటీపీ నాయకులు యం.ముసలయ్య, పుట్లూరి యోగీశ్వరరెడ్డి, పులి నాయబ్, కురిమేటి బాలసుబ్రహ్మణ్యం, పలువురు పాల్గొన్నారు.

రోగులకు అన్నదానం

కనిగిరిరూరల్: స్నేహ హస్తం ఆధ్వర్యంలో ఆర్టీసీ కండక్టర్, దళిత నాయకుడు చాట్లా ప్రసాద్ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులు, సహాయకులకు, యాచకులకు, పేదలకు అన్నదానం చేశారు. దాతలు, కుమారులు డార్విన్, హిమవర్ధన్, ట్రస్ట్ చైర్మన్ సుధీర్‌బాబు, దుర్గం బాపిస్ట్ చర్చి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

7న మండల సమావేశం

ఉలవపాడు: మండల సాధారణ సమావేశం ఈ నెల 7న జరుగుతుందని ఎంపీడీఓ విజయకుమారి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలన్నారు. ప్రజాప్రతినిధులు సమావేశంలో పాల్గొనాలని కోరారు.

ఆరోగ్య సమస్యలపై అవగాహన

కందుకూరు రూరల్: విద్యార్థులు రోడ్లపై విక్రయిస్తే ఫాస్ట్‌ఫుడ్స్ తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని గ్రంథలపాలకురాలు పి.నాగరజిని సూచించారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి తరగతుల్లో భాగంగా విద్యార్థులకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. రోడ్ల పక్కనే విక్రయించే కొన్ని తినుబండారాలు తినకూడదని సూచించారు. ఎండల తాపాన్ని తీర్చాలంటే ఎక్కువగా మజ్జిగ, కొబ్బరి బొండా నీళ్లు, పుచ్చకాయ, కర్బూజా, తాటికాయలు వంటివి తీసుకోవాలన్నారు.

గుడ్లూరు: వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకుడు ఎల్ ప్రభాకర్‌రెడ్డి సోమవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులకు చదవడం, రాయించడం నేర్పించారు. అనంతరం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

టిప్పర్ బోల్తా

ఉలవపాడు: ప్రమాదవశాత్తు టిప్పర్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ సంఘటన మండల పరిధిలోని జాతీయరహదారి పై వీరేపల్లి జంక్షన్ వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగింది. వివరాల్లోకి వెళితే..చీమకుర్తి నుంచి గ్రానైట్ రాళ్ల లోడుతో కావలి వెళుతున్న టిప్పర్ వీరేపల్లి వద్దకు వచ్చేసరికి అదుపుతప్పి బోల్తాపడింది. రాళ్లు రోడ్డుపై పడిపోయాయి. డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. రోడ్‌సేఫ్టీ, హైవేసిబ్బంది వచ్చి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. రాళ్లను జెసీబీతో పక్కకు నెట్టించి వాహనాన్ని తీశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేలంపాట ఆదాయం రూ.15.63 లక్షలు



వేలంపాట నిర్వహిస్తున్న ఆలయ అధికారులు

సింగరాయకొండ: పురాణ ప్రసిద్ధి చెంది దక్షిణ సింహాచలంగా పేరుగాంచిన పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే దుకాణాలు, ఇతర వాటికి సోమవారంవేలపాట నిర్వహించారు. వేలంపాటలో జెయింట్ వీల్స్ ఏర్పాటుకు అత్యధికంగా రూ.12.10 లక్షల వేలంపాట జరిగింది. గత ఏడాది రూ.9 లక్షలకు పాడుకున్నారు. కొబ్బరిచిప్పలు పోగుచేసుకునేందుకు రూ.1.10 లక్షలకు పాడుకున్నారు. లడ్డు, కలకండ ప్రసాదాల అమ్మకానికి రూ.52,500, కొబ్బరికాయలు విక్రయించేందుకు రూ.1.91 లక్షలకు పాడుకున్నారు. గత ఏడాది వేలంపాట ద్వారా రూ.11.89 లక్షల ఆదాయం వచ్చింది. కూల్‌డ్రింక్స్, ఐస్‌క్రీం అమ్ముకోవటానికి పాటదారులు లేకపోవడంతో మరో తేదీన వేలం నిర్వహిస్తామని ఆలయ అధికారులు వివరించారు. దేవదాయ ఇన్‌స్పెక్టర్ సత్యన్నారాయణ, ఈఓ పి.కృష్ణవేణి, ఆలయ ప్రధాన అర్చకులు ఉదయగిరి వెంకట శేష లక్ష్మీనరసింహాచార్యులు, రికార్డు అసిస్టెంట్ బాపట్ల బ్రహ్మయ్య, వేలందారులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరి



కొండపిలో మాట్లాడుతున్న ఏఓ విజయకుమార్

సీఎస్‌పురం(పామూరు): భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడితే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారి బత్తుల సంపత్‌కుమార్ అన్నారు. మండలంలోని చింతపూడు రైతుసేవాకేంద్రం పరిధిలో సోమవారం మట్టినమూనాలు సేకరించారు. ఈసందర్భంగా ఏఓ మాట్లాడుతూ నేలలో ఏఏ పోషకాలు ఎంతెంత మోతాదులో ఉన్నాయని తెలుసుకోవాలంటే భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించాల్సిన అవసరముందన్నారు. భూసార పరీక్షలు చేయించుకోవడంద్వారా ఆనేల స్వభావాన్నిబట్టి ఏఏ పంటలు సాగుచేసుకోవచ్చు, సేంద్రీయ కర్బన శాతం ఏవిధంగా ఉంది, నేల ఆమ్ల, క్షార గుణాలు, సూక్ష్మపోషకాలు ఎంతమోతాదులో ఉన్నాయో తెలుసుకోవచ్చన్నారు. తద్వారా తగినంత ఎరువుల వాడకంతో దిగుబడులు పెంచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఈఓ పావలి శ్రీనివాసులు, వీఏఏ ఎం.రవిరాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

కొండపి: రైతులు తప్పనిసరిగా మట్టి నమూనా పరీక్ష చేయించుకోవాలని వ్యవసాయాధికారి విజయకుమార్ అన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బందికి మట్టి పరీక్ష నమూనా సేకరణపై అవగాహన కల్పించారు. రానున్న రోజుల్లో మట్టి నమూనా పరీక్ష చేయించుకున్న రైతులకే రాయితీ పథకాల లబ్ధి చేకూరుతుందన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు, ఏఈఓలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో రైతులకు మేలు



పొన్నలూరులో అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది

పొన్నలూరు: ప్రకృతి వ్యవసాయంతో సాగు చేసిన పంటలకు మంచి డిమాండ్ ఉండి అధిక లాభాలు పొందవచ్చని మాస్టర్ ట్రైనర్ బి. ఎస్తేరమ్మ అన్నారు. ప్రకృతి వ్యవసాయం, పంటల సాగుపై పొన్నలూరులో సోమవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన పంటలకు ప్రస్తుతం మార్కెట్‌లో ఎక్కువ డిమాండ్ ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన కలిగి పంటలు సాగు చేయడానికి ముందుకు రావాలన్నారు. ప్రస్తుత సమాజంలో సహజ సిద్ధంగా పండించిన ఆహార ఉత్పత్తులను తినడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చన్నారు. ఎల్‌టీ మందాకిని, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కొండపి: ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలు ఆరోగ్యానికి మంచిదని యూనిట్ ఇన్‌చార్జి రంజిత్ అన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన కూరగాయలను సోమవారం సిబ్బంది విక్రయించారు. ఈ సందర్భంగా యూనిట్ ఇంచార్జ్ రంజిత్ ప్రతి ఒక్కరూ గృహాల్లో కిచెన్ గార్డెన్‌లలో కూరగాయల మొక్కలు నాటుకుంటే రసాయనాలు లేని ప్రకృతి కూరగాయలు మనకు లభిస్తాయన్నారు. వ్యవసాయాధికారి విజయ్‌కుమార్, ఐసీఆర్‌పీలు జోత్స్న, మాలకొండయ్య, గౌతమి, తిరుమల, విజయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

పొగాకు కనిష్ట ధర రూ.210

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో సోమవారం నిర్వహించిన వేలంలో పొగాకు కనిష్ట ధర రూ.210 పలికింది. క్లస్టర్ పరిధిలోని వెన్నూరు, చిన్నవెంకన్నపాలెం గ్రామాలకు చెందిన రైతులు వేలానికి 1023 బేళ్లను తీసుకురాగా అందులో 873 బేళ్లను కొనుగోలు చేసి 150 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.280, సరాసరి ధర రూ.259.65గా నమోదైంది. వేలంలో 18 కంపెనీలు పాల్గొన్నాయి.

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో సోమవారం జరిగిన వేలంలో 457 పొగాకు బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేశారు. పొందూరు క్లస్టర్ గ్రామాలకు చెందిన రైతులు 564 బేళ్లను తీసుకురాగా 107 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.280, కనిష్ట ధర రూ.215 పలికింది. వేలంలో 20 కంపెనీలు పాల్గొన్నాయని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.



కొండపిలో వేలం నిర్వహిస్తున్న అధికారులు

క్లుప్తంగా

బత్తుల బ్రహ్మానందరెడ్డికి దద్దాల శుభాకాంక్షలు



బత్తుల బ్రహ్మానందరెడ్డిని సన్మానిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

కనిగిరిరూరల్: వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్ల మెంట్ పరిశీలకునిగా నియమితులైన బత్తుల బ్రహ్మానందరెడ్డిని పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సోమవారం ఒంగోలులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అంద చేసి సన్మానించారు. పార్టీ నాయకులు పోలు జయరామిరెడ్డి, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, నాగోతు శ్రీకాంత్ చౌదరి, చెన్నుపాటి వెంక ట్రావ్ చౌదరి, రేగుల బాలయ్య చౌదరి, ఆవుల తిరుపతిరెడ్డి చింతం శ్రీను, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవ తిరునాళ్ల



పూజల్లో పాల్గొన్న నేతలు

సీఎస్‌పురం(పామూరు): మండంలోని తిమ్మ రాజుపాలెంలో గ్రామ దేవతలు పోలేరమ్మ, అంకాళమ్మ, చౌడేశ్వరి అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆల యాల్లో రాత్రి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ సతీమణి దద్దాల మంజుభార్గవి, పలువురు పాల్గొని పూజలు నిర్వహించారు.

ఈదురుగాలులతో మోస్తరు వర్షం

సీఎస్‌పురం(పామూరు): సీఎస్‌పురంతో పాటు మండలంలోని పలుగ్రామాల్లో సోమవారం రాత్రి ఈదురుగాలులు, వడగండ్లతో కూడిన మోస్తారు వర్షం కురిసింది. ఈదురుగాలులతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. తీవ్ర ఉక్కపోత, ఎండవేడికి ఉన్న ప్రజలకు రాత్రి కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడ టంతో ఊరటనిచ్చింది.

వసతులు కల్పించాలని వినతి

పొన్నలూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళా శాలకు కావాల్సిన వసతులు ఏర్పాటు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రబాబు ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారం మంత్రి స్వామికి వినతి పత్రం అందజేశారు. పొన్నలూరు వచ్చిన మంత్రి స్వామిని కలిసి పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కళాశాలకు చుట్టూ ప్రహరీ లేకపోవడంతో రాత్రిళ్ల ఆకతాయిలు కళాశాల ఆవరణలో మద్యం సేవించి సీసాలు అక్కడే పడవేస్తున్నా రని, కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మించాలని కోరారు. అలాగే ఓవీ రోడ్డు నుంచి కళాశాలకు వచ్చే రహదారి మట్టి రోడ్డు కావడంతో వర్షం పడినప్పుడూ బురదమయంగా ఉండి విద్యా ర్థుల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, సీసీ రోడ్డు నిర్మించాలని విన్నవించారు.

విజ్ఞాన తరగతులు సద్వినియోగం చేసుకోండి



పిల్లలతో ఆటలు ఆడిస్తున్న ఉపాధ్యాయురాలు

సీఎస్‌పురం(పామూరు): వేసవి విజ్ఞాన తరగ తులు చిన్న పిల్లలకు ఎంతో ఉపకరిస్తున్నాయని గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కరరావు, అధ్యాప కుడు ఎస్.వెంకటరామయ్య అన్నారు. వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా సోమవారం అధ్యా పకుడు యస్.వెంకటరామయ్య తరగతులకు హాజరైన విద్యార్థులకు గణితం, స్పోకెన్ ఇంగ్లిష్ క్లాసులు మెళకువలు వివరించారు. గణితం అన్ని టికన్నా సులువైనదని, భయం లేకుండా అర్థం చేసుకుంటే అధికమార్కులు పొందటంతో పాటు భవిష్యత్ ఉన్నతంగా ఉంటుందన్నారు. ఉపాధ్యా యురాలు ప్రమీల విద్యార్థులకు తెలుగులో నీతి కథలు, ఇంగ్లిష్ పదాలు, తెలుగు వాక్యాలు పలికించారు. గ్రంథపాలకుడు ఆళ్ల భాస్కరరావు పాల్గొన్నారు.

ప్రసాద్ చంద్రకు సన్మానం



ప్రసాద్‌ను సన్మానిస్తున్న రామన వెంకటేశ్వరరెడ్డి, నేతలు

కనిగిరిరూరల్: ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రటరీగా ఏక గ్రీవంగా ఎన్నికైన ప్రసాద్ చంద్రను సోమవారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో ఏపీజీఈఏ జిల్లా కార్య వర్గ సభ్యులు రామన వెంకటేశ్వరరెడ్డి, సంఘ నాయకులు ఎం రమేష్‌బాబు, జీవి సుబ్రహ్మ ణ్యం, శ్రీనివాసులు, మస్తాన్‌వలి, గోపినాథ్, రాజేష్, వి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మద్యం మత్తు.. జీవితాలు చిత్తు

- మద్యం మత్తులో తరుచూ ప్రమాదాలు
- డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు ప్రత్యేక దృష్టి
- నిత్యం వాహనాలు తనిఖీలు, కేసులు నమోదు
- నెల రోజుల్లో 20 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు



బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీలు చేస్తున్న ఎస్సై అనూక్



చెన్నిపాడు అడ్డరోడ్డు వద్ద మద్యం మత్తుల్లో ప్రమాదానికి గురై మృతి చెందిన యువకుడు



ముత్తరాసుపాలెం వద్ద మద్యం మత్తులో ట్రాక్టర్ నడిపి ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి

పొన్నలూరు: మద్యం సేవించి వాహనాలు నడు పుతూ పలువురు రోడ్డు ప్రమాదలకు గురై తమ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మరి కొందరైతే తీవ్ర గాయాలపాలవుతూ శాశ్వత అంగవైకల్యానికి గురవుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వీరి నమ్ముకొని బతుకుతున్న కుటుంబసభ్యులు అనాథ లుగా మిగిలిపోతు కుటుంబ పెద్ద దిక్కును కోల్పో తున్నారు. ఈ మధ్య కాలంలో ప్రతి రోజు ఏదో ఒక ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అయితే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మద్యం మత్తులోనే జరుగుతున్నాయి. ప్రధానంగా ద్విచక్రవాహనదారులు అయితే సుమారుగా 80 శాతం మంది ఇటువంటి ప్రమాదాలను ఎదుర్కొం టున్నారు. ఇటువంటి క్రమంలో ప్రమాదాలను అరి కట్టేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్, సూచనలు ఇస్తూ ముందుకు వెళ్తున్నారు.

నెల రోజుల్లోనే 20 కేసులు నమోదు


పొన్నలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో గత నెలలో 20 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోద య్యాయి. ఇటీవల తరుచూ ప్రమాదాలు జరుగు తుండటం, ఎక్కువ శాతం ప్రమాదాలు మద్యం మత్తులో జరిగినవి కావడంతో పోలీసులు దీనిపై దృష్టి సారించారు. నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహిస్తున్నారు. ప్రజల ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా వారంలో నాలుగు రోజులకు తగ్గకుండా వాహనాల తనిఖీ చేపడుతున్నారు. మద్యం సేవిం చి వాహనం నడుపుతూ పట్టుబడితే మరోసారి ఇటువంటివి జరగకుండా వారిపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కోర్టులో హాజరుపరుస్తున్నారు. కోర్టుల్లో కూడా న్యాయమూర్తులు కూడా డ్రంక్ అం డ్ డ్రైవ్ కేసుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తు న్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాలు పోగొట్టుకుండా వారికి జరిమానాలు, అవసరాన్ని బట్టి జైలు శిక్ష విధిస్తున్నారు. అయితే పోలీసులు కేసులు నమోదు చేస్తున్నప్పటికీ తీరు మార్చుకోకుండా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో రెండు, మూడు సార్లు పట్టుబడిన వాహనదారులకు న్యాయమూర్తులు భారీగా జరిమానాలు విధిస్తు న్నారు. ఇటీవల కాలంలో కందుకూరు, కనిగిరి మధ్య ఓవీ రహదారిపై మద్యం మత్తు ప్రమాదా లకు గురై ప్రాణాలు పోగొట్టుకున్న వాహనదారుల సంఖ్య అధికమైంది.

- జనవరిలో చిన్నపాడు అడ్డరోడ్డు వద్ద కనిగిరి మండలం కంఠంవారిపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం తాగి వాహనం నడిపి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.
- గత నెలలో ముత్తరాసుపాలెం రోడ్డు ప్రమాదం లో మద్యం తాగి ట్రాక్టర్ నడుపుతూ అదుపుతప్పి కాల్వలోకి వెళ్లడంతో గ్రామానికి చెందిన వ్యక్తి అక్క డికక్కడే మృతి చెందాడు.

తీరు మార్చుకోని వాహనదారులు...

డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలు నివారించడానికి పోలీ సులు నిత్యం తనిఖీలు చేపట్టి కేసులు నమోదుతో పాటు కౌన్సెలింగ్ ఇస్తున్నా వాహనదారులు తీరు మారడం లేదు. ఏదో ఒక సమయంలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడుతూనే ఉన్నారు. బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షలు చేసిన ప్పుడు అందులో 50 నుంచి 100 పాయింట్లు వరకు నమోదైతే కోర్టులో హాజరపరిచినప్పుడు జరిమా నాతో పాటు రెండు రోజుల వరకు జైలు శిక్ష ఉంటుం ది. అలాగే వంద పాయింట్లు దాటితే మద్యం సేవిం చిన శాతాన్ని బట్టి జరిమానా, జైలు శిక్ష వేస్తారు.

వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తున్నాం



ఈ మధ్య కాలంలో డ్రంక్ అం డ్ డ్రైవ్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఎన్నో ప్రమాదాలు జరు గుతున్నాయి. మద్యం మత్తులో నడిపే వారితో పాటు ఎదురుగా వచ్చే అమాయక ప్రజలు కూడా ప్రమాదాలకు బలవు తున్నారు. వీటిని అరికట్టడానికి నిత్యం ఏదో ఒక ప్రాంతంలో తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తున్నాం. సామాజిక బాధ్యతగా బావిస్తూ ప్రమాదాల నివారణకు కృషిచేస్తున్నాం. వాహన దారులు దీనిపై చైతన్యం కావాలి.

– కట్టా అనూక్, ఎస్సై పొన్నలూరు



పార్టీ నేతలను ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ

తిరునాళ్లకు నేతలను ఆహ్వానించిన దద్దాల

పీసీపల్లి: మండల పరిధిలోని వెంగళాపురం సమీపం లో పాలేటి గంగమ్మ నది ఒడ్డున పాలేటి గంగమ్మ తిరుణాళ్ల ఈ నెల 16న ప్రారంభం కానుంది. తిరు నాళ్ల మహోత్సవానికి రావాలని వైఎస్సార్ సీపీ కని గిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ పలువురు నేతలను ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయం లో సోమవారం రీజనల్ కో ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఇన్ ఛార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖరరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మార్కాపురం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాం బాబు, ఒంగోలు ఇన్‌చార్జి చుండూరు రవిబాబులకు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో పీసీప ల్లి మండల నాయకుడులు పోలు జయరామిరెడ్డి, నాగోతు శ్రీకాంత్ చౌదరి, చెన్నుపాటి వెంకట్రావు చౌదరి, రేగుల బాలయ్య చౌదరి, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, ముల్లంగి రవీంద్రరెడ్డి, ఆవుల తిరుపతిరెడ్డి ,చింతం శ్రీను పాల్గొన్నారు.

దద్దాలను తిరునాళ్లకు ఆహ్వానించిన నేతలు

పీసీపల్లి: ఈ నెల 16న జరగనున్న పాలేటి గంగమ్మ తిరునాళ్లకు వైఎస్సార్ సీపీ మండల నాయకులు నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాద వ్‌ను ఆహ్వానించారు. పార్టీ మండల కన్వీనర్ గోప వరపు బొర్రారెడ్డి, ఓకేరెడ్డిలు దద్దాలను కలిసి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా దద్దాలను సన్మానిం చారు. వీరి వెంట పిచ్చిరెడ్డి, బి.యోగిరెడ్డి, పి. వెంక టేశ్వర్లు, పి.చెన్నకేశవులు, ఎం. భాస్కర్, ఎం రాజ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనిగిరిలో పోలీసుల కార్డెన్ సెర్చ్

- 30 బైక్‌లు, 2 ఆటోలు స్వాధీనం



కార్డెన్ సర్చ్‌లో పోలీసు అధికారులు

కనిగిరిరూరల్: పట్టణంలో సోమవారం పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆధ్వర్యంలో సీఐ ఎస్‌కే ఖాజావలి, కనిగి రి, హెచ్‌ఎంపాడు, పీసీపల్లి, వెలిగండ్ల ఎస్సైలు టి.శ్రీరాం, కె.మాధవరావు, జి.కోటయ్య, కృష్ణ పావనిలు, సబ్‌డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది కార్డెన్ సర్చ్‌లో పాల్గొన్నారు. పట్టణంలోని బీసీ కాల నీ, మంగళి మాన్యం, దొరువు బజార్, కాశిరెడ్డి కాలనీ తదితర చెడు నడత, పాత నేర చరిత్ర కల్గిన వ్యక్తులు ఉండే ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. గం జాయి వంటి మత్తు పదార్థాలను విక్రయిస్తున్న పలువురి గృహాలను తనిఖీ చేశారు. పత్రాలు లేని సుమారు 30 ద్విచక్ర వాహనాలను, రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఆయా వాహనా లను పరిశీలించి ఎంవీ యాక్ట్ ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

తల్లిదండ్రులు పిల్లలపై పర్యవేక్షణ ఉండాలి

తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక పర్యవే క్షణ ఉంచాలని డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు. పిల్లల రోజు వారీ కార్యకలాపాలు, నడ వడిక, ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు అనేది తెలుసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంద న్నారు. గంజాయి యువతపై ఎక్కువ ప్రభావం చూపుతోందన్నారు. గంజాయి గూర్చి ఏవరైనా సమాచారం అందిస్తే తక్షణం అందుకు కారణం అయిన వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరా లను గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

ప్రభుత్వ విధానాలపై నిరసన



మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకుడు విజయసారథి



తహసీల్దార్ కార్యాలయంలోని అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

కనిగిరిరూరల్: విద్యారంగంలో ప్రభుత్వ విధానా లకు వ్యతిరేకంగా ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్ర మంలో ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఐ విజ యసారథి మాట్లాడుతూ విద్యా సంస్కరణలు, పున ర్వ్యవస్థీకరణల పేరుతో విద్యారంగాన్ని ప్రయోగశా లగ మార్చడం తగదన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఎస్జీటీలను కేటాయించాలని, ప్రాథమిక తరగతులను హైస్కూల్‌కు అను సం ధానం చేసే విధానంను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం 9 పాఠశాలల విధానాన్ని ఉప సంహరించుకోవాలన్నారు. 45 మంది విద్యా ర్థులు దాటిన తర్వాత రెండో సెక్షన్‌ను అనుమతిం చాలన్నారు. ఉపాధ్యాయులకు పీఆర్సీ ఇవ్వాలని, 30 శాతం మధ్యాంతర భృతి చెల్లించాలన్నారు. పొట్టేళ్ల మాల కొండయ్య మాట్లాడుతూ 117 జీవో రద్దు పేరుతో పాఠశాలలను నిర్వీర్యం చేయడం సరికాదని, ప్రాథమిక పాఠశాలలను కాపాడాలని, ఉపాధ్యాయుల కేటాయింపుల్లో ఉన్న అసంబద్ధ తను తొలగించాలని, 11వ పీఆర్సీ బకాయిలు విడు దల చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయా లని, మూడు డీఏలను విడుదల చేయాలని డిమాం డ్ చేశారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిప త్రాన్ని తహసీల్దార్‌కు అందచేశారు. కార్యక్రమంలో హజరత్‌రెడ్డి, తోట శ్రీనివాసులు, కేవీ సుబ్బయ్య, ఎస్‌కే హుస్సేన్, రామ్మోహన్, ఎస్‌వీ రమణ, ఎస్ రమేష్ బాబు, ఒంగోలు వెంకటేశ్వర్లు, పి అరుణ, ఎస్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

మర్రిపూడి: ప్రాథమిక పాఠశాలకు పూర్వ ప్రాథమిక విద్యను అనుసంధానం చేయాలని ఏపీ టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వాకా జనార్దన్‌రెడ్డి ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వినతిపత్రాన్ని తహసీ ల్దార్ సురేష్‌కు అందజేశారు. ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి టంగుటూరి నాగరాజు, జిల్లా కౌన్సిలర్ ఎంవీ నారాయణ, కోటేశ్వరరావు, కె. శ్రీనివాస రావు పాల్గొన్నారు.

అసంబద్ధ విధానాలు విడనాడాలి

కందుకూరు రూరల్: పాఠశాలలలో అసంబద్ధ విధానాలకు వ్యతిరేకంగా సోమవారం కందుకూ రులోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భం గా కందుకూరు జోన్ కన్వీనర్ ఎస్‌డీ.మునీర్‌బాషా, కో కన్వీనర్లు జనిగర్ల శ్రీనివాసులు, ఆరేబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల లకు పూర్వ ప్రాథమిక పాఠశాలలు అనుసంధానిం చాలన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలకు స్కూల్ అసిస్టెంట్లను కొనసాగించాలన్నారు. ప్రీ హైస్కూ ల్‌కు ప్రధానోపాధ్యాయులు, పీడీ పోస్టులు మం జూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత పాఠశా లలో 45 మందికి ఒక సెక్షన్ దాటిన చోట రెండవ సెక్షన్, ఆ పై ప్రతి 35 మందికి సెక్షన్లు ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు, 12వ పీఆర్సీ ప్రకటన, 11వ పీఆర్సీ ఆర్థిక బకా యిలు విడుదల చేయాలన్నారు. మైనర్ మీడియం స్కూల్స్ కొనసాగించాలన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో రోల్‌తో నిమిత్తం లేకుండా ఇద్దరు టీచర్లు ఉండేలా చూడాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. పూర్వ జిల్లా ఉపా ధ్యక్షుడు తలారి సుబ్బారావు, సీనియర్ ఉపాధ్యా యులు వెంకటస్వామి, సన్ ప్రసాద్‌రావు, మెహరా జుద్దీన్, బాలకోటయ్య, తోట శ్రీనివాసరావు, కమ లాకర్, అసదుల్లా తిరుమలరావు, వేణుగోపాల్ రావు, రవీంద్రారెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాసచారి, పీవీ.రత్నం, కె.వెంకటేశ్వర్లు, కె.రమేష్, వై.ముర ళీకృష్ణ, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

పీసీపల్లి: స్థానిక ఎన్టీఆర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహసీల్దార్ ఉష ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేస విలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేం ద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.

డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం



ఏడుకొండలను సన్మానిస్తున్న సిబ్బంది, నాయకులు

పామూరు: మండలంలోని కంబాలదిన్నె వైద్యశాల డాక్టర్ గద్దే ఏడుకొండలు ఇటీవల ఉద్యోగోన్నతి పొంది జిల్లా ఆయుష్‌శాఖ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా నియ మితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక వైద్యశాలలో ఏడుకొండలను వైద్యసిబ్బంది, పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీటీపీ నాయకులు యం.ముస లయ్య, పుట్లూరి యోగేశ్వరరెడ్డి, పులి నాయబ్, కురిమేటి బాలసుబ్రహ్మణ్యం, పలువురు పాల్గొన్నారు.

రోగులకు అన్నదానం

కనిగిరిరూరల్: స్నేహ హస్తం ఆధ్వర్యంలో ఆర్టీసీ కండక్టర్, దళిత నాయకుడు చాట్లా ప్రసాద్ వర్థంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులు, సహాయకులకు, యాచకులకు, పేదలకు అన్నదానం చేశారు. దాతలు, కుమారులు డార్విన్, హిమవర్ధన్, ట్రస్ట్ చైర్మన్ సుధీర్‌బాబు, దుర్గం బాప్టిస్ట్ చర్చి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

7న మండల సమావేశం

ఉలవపాడు: మండల సాధారణ సమావేశం ఈ నెల 7న జరుగుతుందని ఎంపీడీఓ విజయకుమారి తెలి పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ప్రారంభమ వుతుందన్నారు. అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలన్నారు. ప్రజాప్రతిని ధులు సమావేశంలో పాల్గొనాలని కోరారు.

వేలంపాట ఆదాయం రూ.15.63 లక్షలు



వేలంపాట నిర్వహిస్తున్న ఆలయ అధికారులు

సింగరాయకొండ: పురాణ ప్రసిద్ధి చెంది దక్షిణ సిం హాచలంగా పేరుగాంచిన పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల సం దర్భంగా ఏర్పాటు చేసే దుకాణాలు, ఇతర వాటికి సోమవారంవేలపాట నిర్వహించారు. వేలంపా టలో జెయింట్ వీల్స్ ఏర్పాటుకు అత్యధికంగా రూ.12.10 లక్షల వేలంపాట జరిగింది. గత ఏడాది రూ.9 లక్షలకు పాడుకున్నారు. కొబ్బరిచిప్పలు పోగుచేసుకునేందుకు రూ.1.10 లక్షలకు పాడుకు న్నారు. లడ్డు, కలకండ ప్రసాదాల అమ్మకానికి రూ.52,500, కొబ్బరికాయలు విక్రయించేందుకు రూ.1.91 లక్షలకు పాడుకున్నారు. గత ఏడాది వేలంపాట ద్వారా రూ.11.89 లక్షల ఆదాయం వచ్చింది. కూల్‌డ్రింక్స్, ఐస్‌క్రీం అమ్ముకోవటానికి పాటదారులు లేకపోవడంతో మరో తేదీన వేలం నిర్వహిస్తామని ఆలయ అధికారులు వివరించారు. దేవదాయ ఇన్‌స్పెక్టర్ సత్యన్నారాయణ, ఈఓ పి.కృ ష్ణవేణి, ఆలయ ప్రధాన అర్చకులు ఉదయగిరి వెం కట శేష లక్ష్మీనరసింహాచార్యులు, రికార్డు అసిస్టెంట్ బాపట్ల బ్రహ్మయ్య, వేలందారులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరి



కొండపిలో మాట్లాడుతున్న ఏఓ విజయకుమార్

సీఎస్‌పురం(పామూరు): భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడితే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయా ధికారి బత్తుల సంపత్‌కుమార్ అన్నారు. మండలం లోని చింతపూడు రైతుసేవాకేంద్రం పరిధిలో సోమవారం మట్టినమూనాలు సేకరించారు. ఈసం దర్భంగా ఏఓ మాట్లాడుతూ నేలలో ఏఏ పోషకాలు ఎంతెంత మోతాదులో ఉన్నాయని తెలుసుకోవా లంటే భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించా ల్సిన అవసరముందన్నారు. భూసార పరీక్షలు చేయించుకోవడంద్వారా ఆనేల స్వభావాన్నిబట్టి ఏఏ పంటలు సాగుచేసుకోవచ్చు, సేంద్రీయ కర్బన శాతం ఏవిధంగా ఉంది, నేల ఆంమ్లు, క్షార గుణాలు, సూక్ష్మపోషకాలు ఎంతమోతాదులో ఉన్నాయో తెలుసుకోవచ్చన్నారు. తద్వారా తగినం త ఎరువుల వాడకంతో దిగుబడులు పెంచుకోవచ్చ న్నారు. కార్యక్రమంలో ఏఈఓ పావలి శ్రీనివా సులు, వీఏఏ ఎం.రవిరాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

కొండపి: రైతులు తప్పనిసరిగా మట్టి నమూనా పరీక్ష చేయించుకోవాలని వ్యవసాయా ధికారి విజయకుమార్ అన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బందికి మట్టి పరీక్ష నమూనా సేకరణపై అవగాహన కల్పించారు. రానున్న రోజుల్లో మట్టి నమూనా పరీక్ష చేయించుకున్న రైతులకే రాయితీ పథకాల లబ్ధి చేకూరుతుందన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు, ఏఈఓలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో రైతులకు మేలు



పొన్నలూరులో అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది

పొన్నలూరు: ప్రకృతి వ్యవసాయంతో సాగు చేసిన పంటలకు మంచి డిమాండ్ ఉండి అధిక లాభాలు పొందవచ్చని మాస్టర్ ట్రెనర్ బి. ఎస్తేరమ్మ అన్నారు. ప్రకృతి వ్యవసాయం, పంటల సాగుపై పొన్నలూరులో సోమవారం రైతులకు అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన పంటలకు ప్రస్తుతం మార్కెట్‌లో ఎక్కువ డిమాం డ్ ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన కలిగి పంటలు సాగు చేయడానికి ముందుకు రావాలన్నారు. ప్రస్తుత సమాజంలో సహజ సిద్ధంగా పండించిన ఆహార ఉత్పత్తులను తినడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చ న్నారు. ఎల్‌టీ మందాకిని, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కొండపి: ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిం చిన పంటలు ఆరోగ్యానికి మంచిదని యూనిట్ ఇన్ చార్జి రంజిత్ అన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన కూరగాయలను సోమవారం సిబ్బంది విక్రయించారు. ఈ సందర్భంగా యూనిట్ ఇంచార్జ్ రంజిత్ ప్రతి ఒక్కరూ గృహాల్లో కిచెన్ గార్డెన్‌లలో కూరగాయల మొక్కలు నాటుకుం టే రసాయనాలు లేని ప్రకృతి కూరగాయలు మనకు లభిస్తాయన్నారు. వ్యవసాయాధికారి విజయ్‌కుమార్, ఐసీఆర్‌పీలు జోత్స్న, మాలకొం డయ్య, గౌతమి, తిరుమల, విజయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలపై అవగాహన

కందుకూరు రూరల్: విద్యార్థులు రోడ్లపై విక్రయిస్తే ఫాస్ట్‌ఫుడ్స్ తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని గ్రంథపాలకు రాలు పి.నాగరజిని సూచించారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి తరగతుల్లో భాగంగా విద్యార్థులకు ఆరోగ్య సమస్యలపై అవ గాహన కల్పించారు. రోడ్ల పక్కనే విక్రయించే కొన్ని తినుబండా రాలు తినకూడదని సూచించారు. ఎండల తాపాన్ని తీర్చాలంటే ఎక్కువగా మజ్జిగ, కొబ్బరి బొండా నీళ్ళు, పుచ్చకాయ, కర్బూజా, తాటికాయలు వంటివి తీసుకోవాలన్నారు.

గుడ్లూరు: వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా స్థానిక శాఖ గ్రంథా లయంలో గ్రంథపాలకుడు ఎల్ ప్రభాకర్‌రెడ్డి సోమవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులకు చదవడం, రాయించడం నేర్పించారు. అనంతరం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

టిప్పర్ బోల్తా

ఉలవపాడు: ప్రమాదవశాత్తు టిప్పర్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ సంఘటన మండల పరిధిలోని జాతీయరహదారి పై వీరేపల్లి జంక్షన్ వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగింది. వివరాల్లోకి వెళితే..చీమకుర్తి నుంచి గ్రానైట్ రాళ్ల లోడుతో కావలి వెళుతున్న టిప్పర్ వీరేపల్లి వద్దకు వచ్చేసరికి అదుపుతప్పి బోల్తాపడింది. రాళ్లు రోడ్డుపై పడిపోయాయి. డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. రోడ్‌సేఫ్టీ, హైవేసిబ్బంది వచ్చి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిం చారు. రాళ్లను జెసీబీతో పక్కకు నెట్టించి వాహనాన్ని తీశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పొగాకు కనిష్ట ధర రూ.210

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో సోమవారం నిర్వహించిన వేలంలో పొగాకు కనిష్ట ధర రూ.210 పలికింది. క్లస్టర్ పరిధిలోని వెన్నూరు, చిన్నవెంకన్నపాలెం గ్రామాలకు చెందిన రైతులు వేలానికి 1023 బేళ్లను తీసుకురాగా అందులో 873 బేళ్లను కొనుగోలు చేసి 150 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.280, సరాసరి ధర రూ.259.65గా నమోదైంది. వేలంలో 18 కంపెనీలు పాల్గొన్నాయి.

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో సోమవారం జరిగిన వేలంలో 457 పొగాకు బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేశారు. పొందూరు క్లస్టర్ గ్రామాలకు చెందిన రైతులు 564 బేళ్లను తీసుకురాగా 107 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.280, కనిష్ట ధర రూ.215 పలికింది. వేలంలో 20 కంపెనీలు పాల్గొన్నాయని నిర్వ హణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.



కొండపిలో వేలం నిర్వహిస్తున్న అధికారులు